పోస్టాఫీసులో

శ్రీ వంగల వేణుగోపాలాచార్య

ఊరికంతా అదొకటే పెద్ద పోస్టాఫీసు. రోజూ ఉదయం తొమ్మిది గంటలనుంచి, పదకొండు గంటలదాకా, అనేక రకాల ప్రజలు వస్తూ, పోతూ ఉంటే చాల కోలాహలంగా ఉంటుంది. ఒక మూల స్తంభాన్ని ఆనుకొని, అందరిని పరిశీలిస్తూ, వింటూ, ఎంతకాలాన్నయినా క్షణంకింద జమకట్టెయ్యవచ్చు. పొరపాటున వారి భాషణల్లో రహస్యాలుకూడ దొర్లిపోతూ ఉంటాయి. మనసులో ఉంచుకుంటారు గదూ. యిప్పుడే తొమ్మిది కొవచ్చింది. ఒకొక్కరుగా, జతలుగా, జట్లుగా, జనం పోస్టాఫీసువరండాలోకి వస్తున్నారు.

*　　*　　*

ఒకడు: ఏరా, రాజా, యివాళయినా వస్తుందంటావా. నాకు నమ్మకం లేదు.

రెండవ: హరి కిసన పక్షీ, చుంచు మొహం వేసికొని చెప్పొచ్చావు జోస్యం

మూడవ: పొద్దున్నే పిడిని వెంటబెట్టుకొని ఎవరు రమ్మన్నారసలు. చుంచు...

మొదటి: ఒరేయ్. సంబాళించుకోరోయ్.

నాల్గవ: అబ్బ. ఊరుకోండర్రా... తెల్లారింది మీకు...ఒరే రాజా...సార్టింగ్ ఎంతవరకు వచ్చిందో చూడరా.

రెం: ఎల్లారా వళ్ళేది, సినిమా టిక్కట్ల కోసంలా జనం మూగిఉంటేను.

మూ: ఇప్పుడు చెప్పరా...చుంచూ... నీ జోస్యం.

మొ: ఉండరా...నేను చూచివస్తాను... (వెడతాడు.)

రెం: కనీసం మొన్న వేసినా యివాళ తప్పకుండా రావాలికదూ.

మూ: ఆ...మొన్న వేస్తే ... ఇవాళ... తప్పకుండా వస్తుంది.

రెం: ఏం వేళాకోళంగా ఉందిరా.

మూ: కాకపోతే. రిజిస్ట్రేషన్ ఫీజు రెండు రూపాయలు పుచ్చుకునేదా కానీ కాని, యీ వాంటెడ్ కాలమ్సు వాళ్ళు ఉద్యోగా లిస్తారురా...రారా...రాజా. ఎంతవరకు వచ్చింది సార్టింగ్.

మొ: ఉష్...ఉండరా... కాస్త ఊపిరి పీల్చుకోని...వెధవ D. S. P. నా డాల బూటుతో, కసిదీర తొక్కాడు కాలిని.

రెం: ఆ...D. S. P. యా.

మొ: అదేరా...D.S.P. ఆఫీస్ జవాను. ఇంకా బోలెడున్నాయి...రండి... కాస్త కాఫీతాగి వద్దాము.

*　　*　　*

రామయ్య: ఏమండోయ్. దాసుగారు యిల్లా దయచేశారు.

దాసు: తెల్లారితే స్తే యిక్కడికి రాందే గడుస్తుందిటండి ఏమిటి విశేషాలు.

రా: ఏదో ఊళ్ళు తిరిగే వాళ్ళు మీరు చెప్పాలిగాని, కొట్టులో కూర్చునేవాళ్ళం మేమేమిచెప్తాం...అబ్బాయి జాబులు రాస్తున్నాడా...

దా: ఆ తెలివి వాడికుంటే లేనిదేముందండీ. పట్నంలో ఉన్నవాడు జాబులు కూడా రాస్తాడా. ఏదో ఋణంఉండి, వాడికి కెలకి వందా పమర్పించుకుంటున్నాను.

రా: అదేమిటండీ రేపు అతను సంపాదిస్తే మీకు కాదూ.

దా: రేపు ఏమవుతుందోగాని. వాడు సంపాదించేటప్పటికి ఉన్న ఒక్క యకరం ఎగిరిపోతుందేమో.

రా: పోనిద్దురూ. మనం భూముల్ని సంపాదిస్తాముకాని అవి మనల్ని కానవు కదా...అయినా ఆ బ్బాయి ఒక చిన్న ఉత్తరంముక్క రాస్తే యింత యిదిగా ఉండకపోను...పోనీలెండి.

దా: ఆ...మన పిచ్చి కాకపోతే, అడ్డాలనాడుగాని, గడ్డాలనాడు మనబిడ్డలవుతారుటండీ. ఏదో స్నేహధర్మంగా నడుచుకోవాలి...సరేగాని వీళ్ళ దుంపతెగా, ఎంతకీ యివతలికి రారేమిటండీ యీ పోస్టువాళ్ళు.

ఉండండి. ఒకసారి చూసివస్తాను. ఎంతలో ఉన్నారో (వెళ్లి.. వచ్చి) అబ్బ...అదో లోకం, ఎంత పిలిచినా వినిపించుకోరు. వినపడదా అంటే కొందరి పిలుపులకి తక్షణం తలతిప్పుతారు...అబ్బ...ఉష్.

రా: మరోగంట ఓపికపడితే వాళ్ళే యివతలికి వస్తారుగదండీ.

దా. అదుర్దా అల్లా అనిపిస్తుందిగాని, నాకుమాత్రం తెలియదండీ.

[శాస్త్రిగారి ప్రవేశం]

శాస్త్రిగారు: రిజిస్టరీ దాఖలా ఎక్కడ చేసికుంటారుబాబూ.

రామయ్య: అదిగో. ఆ ఎదురు కిటికీ దగ్గరికి వెళ్లండి.

శా: ఏమోనాయనా. ఎరుగనివాళ్ళం. కొంచెం చేయించి పెడుదూ పుణ్యముంటుంది

రా: సరిసరి. సరాసరి వెళ్ళి, ఆయన కిచ్చి, 'రిజిస్టరీబాబూ' అనండి. ఆయనే చేసికుంటాడు.

శా: తిరుగు రశీదుకూడా కట్టించాలి బాబూ. కొంచెం పుణ్యం కట్టుకొందురూ. పోనీ మీరయినా సరే.

దా: యిల్లాఅయినా కొంత కాలహరణం అవుతుంది. రండి శాస్త్రిగారూ.

నపుంసకతైలం

అంగ, నరములు బలహీనతచెంది చిన్నదైన, తిరిగి యథాప్రకారమై పూర్తి సౌఖ్య మనుభవించుటకు 45 యేండ్ల ప్రఖ్యాతి చెందినది.

1 సీసా రూ.10/కల్లార్ వి.పి.రూ 1-0-0. ఆర్డరుతో రు 1/- పంపవలెను.

డా॥ రత్నం సన్స్ మెడికల్ హాల్

మలక్ పేట బిల్డింగ్స్,

హైదరాబాద్, దక్కన్.

శా: దీర్ఘాయురస్తు... సకలైశ్వర్యసిద్ధిరస్తు...పద నాయనా.

దా: ఎవరికండీ యిది... ఊఁ...సరే... దీనిమీద చేవ్రాలు చేయించండి.

శా: పేరు చూడండి...పురాణపురుషుల పేర్లు పెట్టుకుంటేమాత్రం వాళ్ల ఘనత రావద్దూ...వీడి కథలు...పత్రి రాతలూ... వీడూ —

దాసు: అదేమిటండోయ్...కథలురాసే ఆయనకా...వీరిపేరు నాకు బాగా తెలుసే ...కాని వీరి కథలుంటాయి చూశారు,' చాల ఆదర్శంగా,ఉన్నంతగా ఉంటాయి.

శా: ఆదర్శమట...ఏమిటా ఆదర్శం... ఈ జనులు, ఆశయాలు సోదరులు, ఆలయాలు అంటే ఆదర్శమున్న మాట. అంతే

కాని పూర్వుల పవిత్రాన్ని మలినం చేస్తున్నామనే జ్ఞానం ఉండక్కర్లేదా.

దా: కోప్పడకండి శాస్త్రిగారూ. మీరిల్లా అంటే భక్తి, ఆయన అల్లా రాస్తేనే ముక్తి, యింతకీ...

శా: మీకూ వాడిజబ్బే ఉండి. కలికాలం. శివశివ. యిక్కడ ఒక్క క్షణం ఉండకూడదు...(వెళ్లి పోతాడు)

రా: ఏమండీ. శాస్త్రిగారు ధూకుడుగా వెడుతున్నారే.

దా: బాపయ్య కథలు చదివి ఖంగారు పడుతున్నారు.

రా: (నవ్వుతూ) కథలంటే గుర్తు వచ్చింది. మీవాడు కథలు రాస్తాడుటగా.

దాసు: వాడి మొహం. అదో పిచ్చి ఆవేశం.సరేగాని ముందు మనకథ చూడండి. మనవాడెంతవరకు వచ్చాడు.

రా: ఉత్తరాలయ్యాయి. యిక పత్రికలలో పడ్డాను. రండి ఆ నీడని నిలబడదాము.

* * *

కాశీ: వెంకయ్యా. నీ పోస్టు అందిందా.

వెంకయ్య: అప్పుడే ఏదిరా. అన్నట్టు నిన్న మీ కచేరీలో ఏదో గలాటా అయిందంటనే.

కాశీ: ఏం గలటారా... అదా...అదే. తిమ్మక్కేసులో సాక్ష్యానికి వచ్చారే వాళ్లే. గుమాస్తాతో తగూలాడారు. పూచీకత్తుల సంగతి నీకు తెలిపించడగా. కచేరీ అపుచేసేదాకా పోయిందిలే.

వెం: అదా. సరిసరి. అదేదిలేయ్. కొత్త పెన్నుగొన్నావ్. పూచీకత్తులు మరి ఘాటుగ లేవుకదా. అబ్బా బాంకీవారు కొంచెం జరగండి బాబూ. తాసీల్దారింకా రాలేదా...అదో. మాటలో వచ్చాడు.

సింహాద్రి: ఏరోయ్. మేస్త్రీట్లు ఊసులాడుతున్నారు.

కాశీ: ఓరి నీ దుంపతెగా. యీసారి క్యాంపు చాన్నాళ్లు వేశావే.

సిం: ముందు యీ లోకలుపోస్టు తగలడు. ఏం కొంపులోరా. సానాలు తోడేస్తున్నాయి. గంటకో పూరు. ఘడియకో పల్లె. ఆఫీసర్లకయితే బెంగలేదుకాని, మనముఖం ఎవడు చూస్తాడురా.

కాశీ: అయినా మీవాడు మరీ కటికోడురా. ఆయనలాగే నువ్వూ సంసారం గట్రా వదలిపోతావుగందా. కొంచెం వెనక్కు ముందు చూడొద్దా అంటా.

సిం: ఇంకెంతరా. పదిరోజులు. యీయన్ని ఎత్తేసినారులే.

వెం: సల్లగా చెప్పావు. ఆ వచ్చే దవ్రోయ్.

సిం: ఎవరోగాని కమ్మ్యూయనంట. ఇంకెప్పుడూరా యీ పోస్టు చచ్చేది. పదిన్నరకల్లా యింటికాడ ఉండకపోతే మనిషి ఉగ్రుడయిపోతాడు.

కాశీ: అదేరా నన్నెమడుగుతావు. పనున్నా లేకున్నా అస్తమానం గేటు గంట గుమ్మంముందు తూకోవాలంట్రా. ఇంట్లో ఆడోరు మరీని. గంటగంటకీ బజారు లగెత్తిస్తారు. మళ్లా పత్రోళ్లని బల్లోదించాలె. యింతాచేసి, ఆఫీసులో బెల్లు వాయించగానే హాజరవాలంటరా.

వెం: పోనీరా. కష్టాలన్నీ ఒకయెత్తు. పూచీకత్తులన్నీ ఒకయెత్తు. తగ్గ ఫలం ఉంటే ఎంత కష్టమయితేనేంరా...మన హెల్ప్లోళ్లు రాలేదేంరా.

సిం: అదో...ఏయ్ రహీమ్. యిదర్ ఆరే. హీమ్...మహాజోరుగా హెడ్తున్నావ్. పాకీస్తాన్నం రమ్మందీ.

రహీం: అరే...మన హమ్మయ్...అదే ఆఫీసర్ గారి హమ్మాయికి పెండ్లిబే. పెండ్లి.

సిం: అయితే మానోర్కి టీపీలెయ్యిబే.

రహీం: మన్కి యింకా నిక్కా లేదు భయ్. హేం అయ్యా బాబుగారూ మన్కి తపాల్ సిప్పించండీ వయ్యా. క్యా. పావు గంట. హరే హల్లా. హిందుస్తే పది అయిందీ. హింకా సౌప్పుడ్ వయ్యా.

ఒక పోస్టుజవాను: ఏమండోయ్. కలకరుగాగూ యిగుగో... బాంకీవారు.. తాసీల్దారు . టాక్సు... మేస్త్రీటువారు.. జడ్జీ ...D.S.P. హెల్ప్లోళ్లు ఏరయ్యా యిదిగో మీ తపాలు...అబ్బ... ఉండండయ్యా... ఖంగారూ మీరూను...మేమేమున్నా ఆకుకుంటున్నామా...అయ్యా ప్రొహిబిషన్ వారు... పత్రికవారు అబ్బ. అంతా అయ్యారా.. కొంచెం జరగండి... తలుపు వెయ్యాలి.

[కిటికీతలుపు వేసేస్తాడు]

* * *

రాము: వీడి గుంపతెగా...తలుపు వేశేశాడురా. యివతలికి రాకపోయినా వాళ్లవంక చూస్తుంటే అసంతృప్తి...ఒరే శంకరం అవతల కిటికీపక్కకి ఎళ్లి మనవాడేమి చేస్తున్నాడో చూడరా.

శంకరం: వెడితే మాత్రం, అనుగ్రహించవద్దూ.

రాము: ఫరవా లేదు. ఎంతసేపయినా సరే. వాడు నీవయిపు చూడగానే, ఒక్కసారి, 'ఏమంటావ్' అన్నట్టు, రెండు కనుబొమ్మలూ ఎగరెయ్యి. తర్వాత వాడిముఖం పరిశీలనగా చూడు. తర్వాత.

శం: ఏడిసినట్టుంది, నీ సైకాలజీగ్రాఫ్లూ నువ్వూను. కనుబొమ్మలేకాదు. చివరికి

మనిషనంతా ఎగిరినా - వాడిలో చలనం అనేది కలుగదు. వాని ముఖంలో నిర్లిప్తత, నిశ్చింత, పట్టుదల మూర్తీభవించి, కించిత్తూ చలనారహితమై, సుప్రశాంతంగా...

రామం: ఆపు నీ విద్యాక్‌గిరి. నేను చెప్పినట్టు చేసి చూడుమరి.

శం: నే చెప్తున్నాగా. మన తపస్సు ఫలించనీ. ఒరే అల్లా చూడు. ఆ బట్టతలాయన రోజూ వస్తాడురా టంచన్‌గా. రోజూ ఏముంటుందిరా పోస్టు.

రా: ఆ...వచ్చేవాళ్లందరికీ...మహా... ఉన్నాయిటరా.

శం: కాదురా. రోజూ వస్తుంటే...

రా: అదేరా. ఒకరకం జబ్బు. లేక అలవాటు. మన శరీరాన్నయినాసరే, బలవంతంగా కొన్ని అలవాట్లు చెయ్యి. కాలక్రమేణా అవి చేసేదాకా దానికి తోచదు. యింతకీ అసలు...

శం: అపకోయ్...వాయినా... ఎరక్కపోయి అడిగాను. యింతకీ మనకి సంచిక వస్తుందంటావా.

రా: ఆ...నువ్వు పంపింది వేసికుంటే... నిక్షేపంలా వస్తుంది.

శం: నీ మొహం. వేసికుంటే పంపకేం చేస్తాడురా. అంటే...వేసికుంటాడా అని నా భావం.

రా: నీ మొహంలా ఉంది. వేసికున్నా పంపనివాళ్ళు కోటిమంది. అసలీ తత్వాలకి మూలం అహంభావం. అహంభావం అంటే గర్వమే కాక యింకా చాలా అర్థాలున్నాయి. ఉన్న నలుగురిలోకి తనే గొప్పవాడి ననుకొన్నప్పుడే యిల్లాంటివి...

శం: తగులబడినట్టుంది తత్వపరిశోధన. ఎరక్కపోయి నీకీ గ్రూపు యిచ్చారురా. మనవాడింకా ఏంచేస్తున్నాడో... అదిగో తలుపు తెరిచాడు...చూడు...

రా: ఇంకా మనియార్డరు తీసికోవాలి. రిజిస్టరీలు తీసికోవాలి. యింకో అరగంట తపస్సు చెయ్యవచ్చు...అబ్బా డొక్కలో పొడిచాడు...ఎవర్రా అంత ఘాటుగా పోతుంట.

శం: పోనీరా. టెలిగ్రాఫ్ కౌంటర్ వయిపు వడుతున్నాడు. అదొక అద్భుతత్వం. కొంత ఖంగారుకూడ మిళితమయి ఉండవచ్చు. అయినాకూడా...

రా: మండినట్టుంది నీ రిసెర్చి. డొక్క మాడిపోతేను...ఉష్...కొత్తవరండా చివర నిలబడదాంరా. అన్నట్టు కాంత దగ్గరనుంచి నిన్న జాబు వచ్చిందిరా.

శం: వచ్చిందీ...ఏమిటి విశేషాలు.

రా: తండ్రి వేరే సంబంధం చూశాడుట. చాల పట్టుదలగా ఉన్నాడుట.

శం: తల్లికి నువ్వంటే యిష్టమేకదరా మరి.

రా: అయితేమాత్రం మొగుడినెలా కాదంటుందిరా.

శం: ముహూర్తంకూడ పెట్టేశారా.

రా: అంతదాకా యింకా రాలేదు. కాని నాకొకటి తోస్తోందిరా.

శం: ఏమిటది. ఎదో కొంపకూల్చేవన్నమాటే.

రా: ముందు మనకొంప గట్టిగా ఉండద్దూ.

శం: అసలుసంగతి ఏమిటి యింతకీ.

రా: ఆ పెళ్లికొడుకు నాగపూరులో చదువుతున్నాడుట. ఎడ్రసుకూడ రాసింది. మనం ఒక ఆకాశరామన్న జాబు రాస్తే.

శం: ఉభయులకీ యిష్టం. తల్లికీ యిష్టం. అదే కల్సివస్తుంది. 'శుభస్య శీఘ్రం' కానియ్యిమరి. అదిగో...వెండరుకూడ యివాళ రయిట్ టయిమ్‌కే వచ్చాడురా. కవరు కొందాం.

రా: యింతలో మనవాడు జారుకుంటే.

శం: ఏడిశాడు. అంత త్వరగా వాడు వెళ్ళకలిగితే యీపాటికే మనకి ఆంధ్రరాష్ట్రం వచ్చిఉండేది. నడు...నడు...

* * *

సరిగ్గా పదకొండు గంటలకి, ఒక్కొక్క పోస్టు జవానే. మొహమింగా, యువతిలికి రావడమూ, వచ్చినవాడు తను చీటువాడు కాకపోవడంతో, కదలిన జనప్రవాహంలో కొంత నిరుత్సాహులై ఆగిపోవడమూ, మళ్ళీ కదలడమూ, ఫలితంగా, ఒక్కొక్క పోస్టు జవాను, వెంటబడ్డ ఒక్కొక్క గుంపుతో సహా, పోస్టాఫీసు ప్రక్కనేఉన్న సత్రపు టసరుపయి విశ్రమించి, తాపీగా జాబులందివ్వడంలో లీనమయిపోతాడు. ★

అన్యాయం

18-వ పేజీ తరువాయి)

చాడు లోనికి. సోమయ్యను చూడగానే కంపించి పోయాడు.

"ఏం? ఇలా వచ్చే వెందుకు?" ప్రశ్నించాడు సోమయ్య.

"పనికి బాబూ..."

అతని సమాధానం పూర్తికాకముందే,

"అక్కర్లేదు. ఇంకొకడ్ని పెట్టుకున్నాం. నీ ఇష్టమొచ్చినప్పుడు వస్తే, నీకోసం కాచుకూర్చుంటా మనుకున్నావా?" అనేశాడు సోమయ్య.

"నా అమ్మ చనిపోయిందండీ" కళ్ళలో నీళ్ళు తిరిగాయి రాముడికి. ఇంకేమీ చెప్పలేకపోయాడు. కొంచెంసేపు నిశ్శబ్దం.

"ఇదుగో, చూడూ, ఇంకేమీ లాభం లేదు. నీబదులింకొకడ్ని పెట్టుకున్నాం. ఇంకెక్కడయినా చూసుకోపో." సావధానంగా చెప్పాడు సోమయ్య.

"రక్షించాలి బాబూ! మీరలాగంటే బ్రతకలేను. దిక్కులేనివాడ్ని" దీనంగా ప్రార్థించాడు రాముడు.

"ఇదిగో! నీక్కాదూ, చెప్పేది?" అధికారపూర్వకంగా గర్జించాడు సోమయ్య.

"పోనీ, నాకు రావలసిన జీతం యిప్పించండి."

"ఏడిశావ్! నీకు జీతం ఏంటి? ఇవ్వవలసిందంతా ఇచ్చేశాము. మర్యాదగా యింటికి నడు."

"ఇంత న్యాయమా బాబూ!

"మర్యాదగా పోతావా గెంటించాలా."

వెనక్కి తిరిగాడు రాముడు. తనకున్న ఆధారం కాస్తా పోయింది. పదహారు సంవత్సరాల్లో తన కంటగావున్న తల్లి కూడ లేదు. ఇక తనేమైతే ఎవరిక్కావాలి. లోకం అంతా అంధకారం. అంతా అన్యాయం. బహిరంగ దోపిడి. ఇన్ని న్యాయస్థానాలున్నై. ఏం లాభం? తనొక్కడికి న్యాయం జరిగించలేవు. చావన్నా రాదు. అదికూడా అదృష్టవంతులకే వస్తుంది. తన దుస్థితితో ప్రపంచానికేం సంబంధం? తన దారిని తాను సాగిపోతూంది కాలం. అడుగుల్లో అడుగులు వేసుకుంటూ తన గుడిసె చేరుకున్నాడు రాముడు. ఇంట్లో మాత్రం ఏముంది? అంతా శూన్యం. తన కింక గుడిసెతో పని లేదు. ఏం చేసుకుంటాడు. దీర్ఘంగా నిట్టూర్చి ఒక మూల చతికిల పడ్డాడు. ఏమీ తోచలేదు. అకస్మాత్తుగా లేచాడు. బయటికి వచ్చేశాడు. గబగబా స్మశానానికి నడిచాడు. తల్లి సమాధివైపు నడిచాడు. అక్కడ మాత్రం ఏముంది? సమాధి ప్రక్కనే కూర్చున్నాడు. తీవ్రంగా ఆలోచించసాగాడు. చుట్టు ప్రక్కల పక్షుల శబ్దాలు వినపడుతున్నై. వాటిష్టం వచ్చినట్లవి గాలిలో ఎగురుతూ ఆడుతున్నై. కొంతసేపటికక్కడే వెలికిలా పడుకున్నాడు. ఎండ తీవ్రంగా కాస్తోంది. చుట్టూ పరికించాడు. ఆ విశాల ప్రదేశంలో నున్న జీవరాసులన్నీ సంతోషంగానే వున్నై. అక్కడ తానొక్కడే విచారంగా వుంది. ఒక పక్షిజన్మ మెత్తినా, తన కా విచారం వుండేదికాదు. జరిగిపోయిందంతా అతని కళ్ళకు కట్టినట్టు కనిపిస్తూంది. సూర్యాకాశంలోకి చూస్తూ అలాగే వుండిపోయాడు రాముడు. ★